


# ఆరోహణము

**యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!**

**మూలవాక్యము: కీర్తన 68:18** నీవు ఆరోహణమైతివి పట్టబడినవారిని చెరపట్టుకొని పోతివి మనుష్యులచేత నీవు కానుకలు తీసికొనియున్నావు. యెహోవా అను దేవుడు అక్కడ నివసించునట్లు విశ్వాసఘాతకులచేత సహితము నీవు కానుకలు తీసికొని యున్నావు.

**ఆరోహణం అనగా ఎక్కివెళ్ళడం, పైకి వెళ్ళడం అని అర్థం.**

1. **యెహోవా దేవుని ఆరోహణము: కీర్తన 47:5 దేవుడు ఆర్భాటముతో ఆరోహణమాయెను బూరధ్వనితో యెహోవా ఆరోహణమాయెను.**
2. **యెహోవా మహిమ ఆరోహణము: యెహెజ్కేలు 10:4** యెహోవా మహిమ కెరూబులపైనుండి ఆరోహణమై మందిరపు గడప దగ్గర దిగి నిలిచెను మరియు మందిరము మేఘముతో నిండెను, **ఆవరణమును యెహోవా తేజో మహిమతో నిండిన దాయెను.**
3. **యెహోవా దూత ఆరోహణము: న్యాయ 13:20** ఎట్లనగా, జ్వాలలు బలిపీఠము మీదనుండి ఆకాశమునకు లేచుచుండగా **యెహోవా దూత** బలిపీఠముమీదనున్న ఆ జ్వాలలలో **పరమునకు ఆరోహణమాయెను.** మానోహయు అతని భార్యయు దానిని చూచి నేలకు సాగిలపడిరి.
4. **యెహోవా ప్రవక్త(పాతనిబంధన కాలపు ప్రవక్త) ఆరోహణము:2 రాజులు 2:11** వారు ఇంక వెళ్లుచు మాటలాడుచుండగా ఇదిగో అగ్ని రథమును అగ్ని గుఱ్ఱములును కనబడి వీరిద్దరిని వేరు చేసెను; అప్పుడు **ఏలీయా సుడిగాలిచేత ఆకాశమునకు ఆరోహణమాయెను.**

***యేసు క్రీస్తు (మనుష్య కుమారుని) ఆరోహణము:*** **లూకా 24:51** వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలోనుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణుడాయెను.

1. **యేసు క్రీస్తు ఆరోహణమైనప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయాడు. ఆయన ఆకాశమండలము లన్నిటికంటె మరి పైకి ఆరోహణమైన వాడునై యున్నాడు.**

**ఎఫెసి 4:8-10** *8* అందుచేత ఆయన **ఆరోహణమైనప్పుడు, చెరను చెరగా పట్టుకొనిపోయి** మనష్యులకు ఈవులను అనుగ్రహించెనని చెప్పబడియున్నది.

*9* ఆరోహణమాయెననగా ఆయన భూమియొక్క క్రింది భాగములకు దిగెననియు అర్థమిచ్చు చున్నదిగదా.

*10* దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు **ఆకాశమండలము లన్నిటికంటె మరి పైకి ఆరోహణమైన వాడునై యున్నాడు.**




2. అంత్య దినములలో జరగబోవు ఇద్దరు ప్రవక్తల ఆరోహణము, పునరుత్థానము:

ప్రకటన 11:12 అప్పుడుఇక్కడికి ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు విని, మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి; వారు పోవుచుండగా వారి శత్రువులు వారిని చూచిరి.

ముగింపు:-

రెండవ రాకడలో మనుష్యుల ఆరోహణము: యేసు క్రీస్తు రెండవ రాకడలో ఈ భూమి మీదికి వస్తున్నారు. ఈ రెండవ రాకడ 2 భాగాలుగా ఉంది. మొదట ఆయన మధ్య ఆకాశమునకు దిగి వస్తారు. అప్పుడు యేసు నందు నిద్రించిన వారు మొదట లేచి, ప్రభువును ఆ మధ్యాకాశములో ఎదుర్కొనుటకు మేఘముల మీద కొనిపోబడతారు (ఆరోహణమవుతారు). ఆ మీదట ఆయన యందు విశ్వాసముంచి సజీవులుగా నిలిచియుండు వారు మేఘముల మీద ఆయనను ఎదుర్కొనుటకు కొనిపోబడుదురు(ఆరోహణమవుతారు). అప్పుడు ఏడేండ్లు ఈ లోకం మీదికి శ్రమల కాలం రానుంది. ఆ 7 ఏండ్ల శ్రమల కాలం ముగిసిన తర్వాత యేసయ్య, మరియు యేసయ్యను ఎదుర్కొనుటకు ఆరోహణమైనవారు ఈ భూమి మీదికి వచ్చి వెయ్యేండ్లు రాజ్య పరిపాలన చేస్తారు. అయితే 7 ఏండ్లు శ్రమలకాలంలో విడువబడినవారు ఎక్కువ శ్రమానుభవ జీవితంలోనికి వెళ్తారు. అవి అతిభయంకరమైన శ్రమలు గనుక ఆ 7 యేండ్ల శ్రమకాలం తప్పించుకోవాలంటే మన మందరం మేఘముల మీద ఆరోహణమై యేసయ్యను కలసికొనుటకు వెళ్ళడం మినహా వేరే అవకాశమేది లేదు.

అలాంటి ఆరోహణ అనుభవం కొరకు పరిశుద్ధాత్ముడు మనలను సిద్ధపరచును గాక.

ఆమేన్. ఆమేన్. ఆమేన్.